జస్టిస్ ఏవీ శేషసాయి సేవలు భేష్

• హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా జస్టిస్ ఏవీ శేషసాయి అందించిన సేవలు ప్రశంసనీయమైనవని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కొనియాడారు. హైకోర్టులో న్యాయ మూర్తిగా సేవలందిస్తున్న జస్టిస్ శేషసాయి జూన్ 2వ తేదిన పదవీ విరమణచేయ నున్నారు. ఈ నేపథ్యంలో ఆయన సేవలకు గుర్తింపుగా హైకోర్టు మొదటి కోర్టు హాల్లో శుక్రవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ 1962లో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం లో సామాన్య కుటుంబంలో పుట్టిన జస్టిస్ శేషసాయి భీమవరంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తరువాత ఏలూరు సీఆర్ రెడ్డి కళాశాలలో న్యాయశాస్త్రం పూర్తి చేసి 1987లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారని గుర్తు చేశారు. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా, 2014లో న్యాయమూర్తిగా పదోన్నతి పొంది న్యాయమూర్తిగా విశిష్ట సేవలందించారని ప్రస్తుతించారు. జస్టిస్ శేషసాయి సహనానికి పెట్టింది పేరని ప్రశంసించారు. తన కెరీర్ లో సుమారు 23 వేల కేసులను పరిష్కరించారని, న్యాయవ్యవస్థలో ఇంచుమించు అన్నివిభాగా ల్లోను జస్టిస్ శేషసాయి అంకితభావంతో సేవలందించారని శ్లాఘించారు.

న్యాయమూర్తి జస్టిస్ శేషసాయి మాట్లాడుతూ ముందుగా న్యాయమూర్తిగా తన కెరీర్ లో సహాయ సహకారాలు అందించిన ప్రస్తుత ప్రధాన న్యాయ మూర్తి సహా పూర్వపు ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, తన పేషీ అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విభజన జరిగి ఏపీకి ప్రత్యేక హైకోర్టు ఏర్పాటు సమయంలో తాత్కాలిక వసతుల కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నా మని గుర్తు చేశారు. ఆ సమయంలో విజయవాడ, గుంటూరు న్యాయవాదులు అందించిన సహాయ సహకారాలు మరువలేనివని కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బార్ అసోసియేషన్ దేశంలోని అత్యుత్తమ బార్ అసోసియేషన్లలో ఒకటని జస్టిస్ శేషసాయి ఈ సందర్భంగా వివరించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.నాగిరెడ్డి మాట్లాడుతూ జస్టిస్ ఏవీ శేషసాయి పలు సివిల్, క్రిమినల్ చట్టాలకు సంబంధించిన అనేక అంశాల్లో మరపురాని పాత్రపోషించి న్యాయ వ్యవస్థకు మంచి సేవలు అందించారన్నారు. హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.చిదంబరం మాట్లాడుతూ శేషసాయి న్యాయమూర్తిగా అనేక అంశాల్లో కీలకమైన తీర్పులు ఇచ్చారని గుర్తు చేశారు. ఏపీ హైకోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ 25 ఏళ్ళు న్యాయవాదిగా, 11 సంవత్సరాలు న్యాయమూర్తిగా జస్టిస్ శేషసాయి న్యాయ వ్యవస్థలో విశిష్టమైన సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయ మూర్తులు, రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి సత్య ప్రభాకర్ రావు, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వై లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు నడుం బిగిద్దాం

• హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్
• న్యాయ సేవాసంస్థల రాష్ట్ర వ్యాప్త ప్రచారం



అమరావతి, ఆంధ్రప్రభ: పర్యావరణాన్ని కాపాడుకుందాం.. పుడమితల్లిని సంరక్షించుకుందామనే నినాదంతో న్యాయసేవాధికార సంస్థ చేపట్టిన మహోద్య మంలో భాగస్వాములు కావాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా శుక్రవారం సీజేతో పాటు హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ ఏవీ శేషసాయి , లీగల్ సర్వీసెస్ అథారిటీ సెల్ చైర్మన్ జస్టిస్ ఉప్మాక దుర్గా ప్రసాదరావు, తదితరులు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 5వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా అవగా హనా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సాలిడ్ వేస్ట్ మేనేజిమెంట్, పర్యావరణ పరిరక్షణపై రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ దశలో సాలిడ్ వేస్ట్ మేనేజిమెంట్, బయోవేస్ట్‌ను సక్రమంగా వ్యర్థపరచి మానవ ప్రాణాల రక్షణ కోసం న్యాయ సేవా సంస్థలు ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టటం అభినందనీయమన్నారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా ప్రచారం నిర్వహించనున్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో హైకోర్టు రిజిస్ట్రార్లు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్య కార్యదర్శి ఎం బబిత, పరిపాలనాధికారి డాక్టర్ హెచ్ అమరలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పొగాకుతో కేన్సర్‌ను కొని తెచ్చుకోవద్దు

అమరావతి, ఆంధ్రప్రభ: పొగాకుతో కేన్సర్ ను కొని తెచ్చుకోవద్దు అని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సూచించారు. పొగాకు మన శరీరంలోని ప్రతి అవయవాన్నీ నాశనం చేస్తుందన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినాన్నిపురస్కరించుకుని శుక్రవారం అధికారుల చేత ఆయన ప్రతిజ్ఞ చేయించడంతో పాటు తాను కూడా ప్రతిజ్ఞ చేశారు. పొగాకు ఉత్పత్తుల్ని వాడడం వల్ల ఏర్పడే దుష్ఫలితాలు, వాటిని ఎలా నివారించాలి వంటి అంశాలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా డిఎంహెచ్వోల ఆధ్వర్యంలో పలు ప్రచార కార్యక్రమాల్ని నిర్వహించారు. పొగాకు ఉత్పత్తుల వల్ల ఏర్పడే అనారోగ్య సమస్యల గురించి తెలియజెప్పేందుకు బ్యానర్లు ప్రదర్శిస్తూ ర్యాలీలు నిర్వహించారు. పొగాకు ఉత్పత్తుల్ని వాడడం వల్ల పలు అనారోగ్య సమస్యలతో పాటు ముఖ్యంగా క్యాన్సర్ వ్యాధికి గురికావడం వంటి అంశాలపై అవగాహన కల్పించేకార్యక్రమాల్ని నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏపీని హస్తకళల హబ్‌గా తీర్చిదిద్దనున్న కేంద్రం

ఏపీ బీజేపీ ఆర్టిజన్స్ సెల్ కన్వీనర్ బంగారు బాబు

అమరావతి, ఆంధ్రప్రభ: ఆంధ్రప్రదేశ్‌ను హస్త కళల హబ్‌గా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చేప ట్టనున్నట్లు ఏపీ బీజేపీ ఆర్టిసన్స్ విభాగం కన్వీనర్ బంగారు బాబు చెప్పారు. రాష్ట్ర బీజేపీకార్యాలయంలో శుక్ర వారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బంగారు బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం హస్త కళల్లో రాణించిన వారికి శిల్ప గురు పేరిట సత్కరించనుందని. చేతి వృత్తుల్లో ప్రతిభ చూపే మహిళలు, యువతను గుర్తించడంతో పాటు వారిని ప్రోత్సహించేందుకు బహుమతులు, సముచిత అవకాశాలు కలిపిస్తుందని తెలిపారు. గుర్తించిన కళాకారులకు రాష్ట్రపతి చేతుల మీదుగా బహుమతులు అందజేస్తుందన్నారు. శిల్ప గురు పేరిట బహుమతులు అందుకున్న కళాకారులకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల్లో మంచి గుర్తింపు దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. కళాకారులనే కాకుండా వీరికి శిక్షణ ఇచ్చి తీర్చి దిద్దిన గురువులను కూడా కేంద్ర ప్రభుత్వం సత్కరించ నుందన్నారు. విలేకరుల సమావేశంలో బీజేపీ నేతలు పాల్గొన్నారు.

ఫుడ్ సేఫ్టీకి యాక్షన్‌ప్లాన్

• ఎఫ్ఎస్ఎస్ఏఐలో అవగాహనా ఒప్పందం • రూ.80 కోట్లతో ఫుడ్ ల్యాబ్‌లు, మొబైల్ ల్యాబ్‌లు ఏర్పాటు
• ఆరోగ్యకర ఆహారంపై బోధన
• డిసెంబర్ నెలాఖరు వైజాగ్, గుంటూరు, తిరుపతిలో ఫుడ్ ల్యాబ్‌ల కార్యకలాపాలు
• కల్తీరాయుళ్ళ ఆటకు చెక్‌పెట్టేలా కార్యాచరణ

అమరావతి, ఆంధ్రప్రభ: ఆహార శుభ్రత.. భద్రతలో మన రాష్ట్రం వెనుకబడిందనేది కాదనలేని నిజం. రాష్ట్రంలో ఫుడ్‌సేఫ్టీపై పర్యవేక్షణ లేకపోవడంతో హోటల్ నిర్వాహకులు, చిరు వ్యాపారులు ఇష్టారాజ్యంగా కల్తీ చేస్తున్నారు. సురక్షితమైన ఆహారంతోనే మెరుగైన ఆరోగ్యం అని చెబుతున్నప్పటికీ ఆ మాటలు గోడమీద రాతలుగామానే మారిపోతున్నాయి. కల్తీని కట్టడి చేయలేకపోవడానికి సిబ్బంది కొరత ఒక కారణం కాగా ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లు అరకొరగా ఉండటం మరో కారణం. ఈ క్రమంలో రాష్ట్రంలో ఆహార భద్రతపై వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా న్యూఢిల్లీలోని భారత ఆహార భద్రత మరియు నియంత్రణ శాఖ (ఎఫ్ఎస్ఎస్ఏఐ)తో అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. తద్వారా రూ.80 కోట్ల నిధులు సమకూ రాయి. ఈ నిధులతో ఆంధ్రప్రదేశ్‌లో ఫుడ్ ల్యాబ్‌లు, మొబైల్ ఫుడ్ ల్యాబ్‌ల ఏర్పాటుకు, ఆహార భద్రత పర్యావరణ వ్యవస్థను మెరుగుపరిచేలా యాక్షన్‌ప్లాన్ రూపొందించారు.

పరిశుభ్రతకు రేటింగ్

పరిశుభ్రతకు రేటింగ్ ఇవ్వడం, ఆరోగ్యకర ఆహారంపై బోధన, క్యాంపస్‌ల లో అవగాహన, శుభ్రమైన ఫుడ్ హబ్‌లు, శుభ్రమైన కూరగాయల హబ్‌లు వంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించేలా చర్యలు చేపట్టాని నిర్ణయిం చారు. ఆర్‌యూసీఓ (వంటనూనె పునర్వినియోగం) కార్య క్రమాలు, సింథటిక్ ఫుడ్ కలర్స్ కట్టడి కోసం ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వంటనూనె పునర్విన యోగంపై ఈ ఏడాది మొదటి నాలుగు నెలల్లో 300లకు పైగా కేసులు నమో దయ్యాయి. ఈ ఏడాది డిసెంబర్ నెలాఖరు నాటికి వైజాగ్, గుంటూరు, తిరుపతిలలో మూ డు ఫుడ్ ల్యాబ్‌ల కార్యకలాపాలు ప్రారంభించేందుకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. వైజాగ్‌లోని బేసిక్ ఫుడ్ ల్యాబ్ సేవలు జూన్ జూలై నాటికి అందుబాటులోకి రానున్నాయి.

రాష్ట్రంలో నాలుగు మొబైల్ ఫుడ్ సేఫ్టీ ల్యాబ్‌లు ఇప్పటికే పనిచేస్తుండగా మరో పది మొబైల్ ఫుడ్ సేఫ్టీ ల్యాబ్‌లు త్వరలోనే వినియోగంలోకి తీసుకువచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. వైజాగ్‌లో ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభమైన మైక్రోబయాలజీ లేబొరేటరీ, మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌ల కార్యకలాపాలు త్వరలోనే ప్రారంభం కానున్నాయి.

పనితీరుపై ఆరా

ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది పనితీరు, ఫుడ్ ల్యాబ్‌లు, వాటర్ ల్యాబ్‌ల పనితీరును ఇటీవల సమీక్షించిన ఫుడ్‌సేఫ్టీ కమిషనర్ వెంకటేశ్వర్ పలు అంశాలపై ఆరా తీశారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్ణీత వ్యవధిలో నమూనాలను తీసుకుని పరీక్షించేలా చర్యలు చేపట్టారు. నిషేధిత ఫుడ్ కలర్స్, సింథటిక్ ఫుడ్ కలర్స్ వాడకం, వంటనూనెల పునర్వి ని యోగం వల్ల క్యాన్సర్ వస్తుంది. ఈ క్ర మంలో వీటిపై నిఘా పెంచి కఠిన చర్యలు తీసుకొనేందుకు ఫుడ్‌సేఫ్టీ అధి కారులు సిద్ధం అవుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆహార భద్రత చట్టం 2006 ను సమర్థవం తంగా అమలు చేయ డం కోసం ఎప్పటి కప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహిం చాలని నిర్ణ యిం చారు. వంట నూనెల పున ర్విని యోగాన్ని తగ్గించడం కోసం, ఆహార భద్రతా నియమాలు, నిబంధనలను సమర్థ వంతంగా అమలు చేసేం దుకు రూపొందించిన విధానాల అమలుపై ఆహారభద్రతా విభాగం అధికారులు ప్రత్యేక దృష్టిసారించనున్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రజారోగ్యంతో కల్తీ వ్యాపారులు చెలగాటం ఆడుతున్నా రు. కుళ్ళిన కూరలు, మాంసానికే మసాలా రాసి టేస్టీ టేస్టీగా హోటల్ నిర్వాహకులు వినియోగదారులకు వండి వడ్డిస్తు న్నారు. కాలం చెల్లించిన దినుసులతో తయారుచేసిన బిర్యానీ ని కస్టమర్లు లొట్టలేసుకుంటూ తింటున్నారు. నూనెలు, పాలు, నీళ్ళు, ఐస్‌క్రీమ్స్, నెయ్యి, కాఫీ, టీ, సాస్‌లు ఇలా దేన్నీ వదలకుండా వ్యాపారులు కల్తీ చేస్తున్నారు. అత్యధికశాతం రెస్టారెంట్‌లు, హోటళ్ళు ఆహార భద్రతా ప్రమాణాలకు తిలో లదాలు ఇస్తున్నాయి. ఈ క్రమంలో ప్రజారోగ్యం ప్రమా దంలో పడుతోంది. ఈ క్రమంలో ప్రజారోగ్యంపై రాష్ట్రప్రభు త్వం ప్రత్యేక దృష్టిసారించింది. పెదవాల్తేరు (విశాఖ పట్నం)లోని స్టేట్ ఫుడ్ ల్యాబ్ క్యాంపస్‌లో రూ.4.76 కోట్లతో మైక్రోబయాలజీ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. గుంటూరు, తిరుపతి, కాకినాడ, విశాఖపట్నంలో రూ.2.07 కోట్లతో నాలుగు మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ లను అందు బాటులోకి తెచ్చారు. మొబైల్ టెస్టింగ్ ల్యాబ్స్‌లో మార్కెట్‌లో విక్రయించే ఆహారపదార్థాలను తనిఖీ చేసినట్లైతే కల్తీ లెక్కతేలే అవకాశం ఉంది.

వ్యాపారస్తుడు కల్తీకి పాల్పడ్డట్లు టెస్టింగ్‌లో తేలితే వెంటనే కేసు నమోదు చేసి జేసీ కోర్టులో హాజరుపర్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో టెస్టింగ్‌ల సంఖ్య పెంచాలని ఫుడ్‌సేఫ్టీ అధికారులు నిర్ణయించారు. ఫిబ్రవరిలో మొబైల్ టెస్టింగ్ ల్యాబ్స్ ప్రారంభమయ్యాయి. వాటిలో పనిచేసేందుకు నిపుణులైన ఉద్యోగుల్ని నియమించేందుకు కసరత్తు చేస్తు న్నారు. ఫుడ్‌సేఫ్టీ వాహనాలపై టోల్‌ఫ్రీ నెంబర్‌ను అందుబా టులోకి తేవడం ద్వారా కల్తీ ఆహారంపై పెద్ద సంఖ్యలో ఫిర్యా దులు వచ్చే అవకాశం ఉందని ఆ దిశగా చర్యలు చేపట్టను న్నట్లు తెలుస్తోంది. కల్తీరాయుళ్ళపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకుంటే తప్ప నాణ్యమైన ఆహారం ప్రజలకు దొరకదన్నది బహిరంగ రహస్యం.

ఏపీలో ఆర్థిక పరిస్థితులపై గవర్నర్‌ను వివరాలు కోరాం

• ఆపద్ధర్మ ప్రభుత్వం అక్రమ చెల్లింపులు చేస్తోంది
• ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిపై వివరాలు తెప్పించు కొని ఇవ్వాలంటూ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌ను కోరినట్లు ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ప్రభుత్వ ప్రధా కార్యదర్శి నుంచి అన్ని వివరాలు తెప్పించుకొని ఇవ్వాలని పేర్కొన్నామన్నారు. రాజ్ భవన్‌లో శుక్రారం సాయంత్రం ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను బీజేపీ ప్రతినిధి బృందంతో పురందేశ్వరి కలిశారు. అనంతరం రాజ్ భవన్ వెలుపల విలేకరులతో మాట్లాడుతూ గతంలోనే రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఆందోళన కరంగా ఉందంటూ తన వద్దనున్న సమాచారం ప్రజల ముందుంచానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్బీఐ, ఎఫ్ఆర్‌బీఎం నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ఆస్తులను తనఖా పెట్టి అప్పులు తెచ్చిందన్నారు.

ప్రభుత్వ అప్పులను కాదని చివరకు కార్పోరేషన్ల పేరిట కూడా అప్పులు తీసుకొచ్చిందని ఆమె తెలిపారు. ప్రజలు తాగే మద్యంపై రానున్న రోజుల్లో కార్పోరేషన్‌కు వచ్చే ఆదాయం చూపించి కూడా అప్పులు తెచ్చారని పేర్కొన్నారు. ఓ వైపు అప్పులు చేస్తూనే మరో వైపు ప్రభుత్వ ఉద్యోగుల పీఎఫ్, ఇతర నిధులు తీసుకోవడం, పంచాయితీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు దారి మళ్లించడం, కాంట్రాక్టర్లకు చెల్లింపులు జరపకపోవడం వంటి పలు ఆర్థిక అవకతవకలకు ప్రభుత్వం పాల్పడిందన్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు, అసలు తడిసి మోపెడై చివరకు ఉద్యోగులకు జీతాలు, పెన్షనర్లకు ఫించన్లు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత అందుకు ముందు కాంట్రాక్టర్లక బకాయిలను సీఎఫ్ఎంఎస్‌కు అప్‌లోడు చేసినప్పటికీ ప్రాధాన్యతా క్రమంలో చెల్లించకుండా ఇష్టమైన వారికి మాత్రమే చెల్లింపులు జరుపుతున్నా రన్నారు. ఆపద్ధర్మ ప్రభుత్వంగా ఉండి నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు జరపడం సమంజసం కాదన్నారు. అన్ని విషయాలను రాష్ట్రగవర్నర్ దృష్టికి తీసుకు రావడంతో పాటు ఏయే పద్దుల కింద ఎన్ని అప్పులు తీసుకొచ్చారు, కార్పోరేషన్లపై తీసుకొచ్చిన అప్పులు, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక స్థితిగతులు, పోలింగ్ తదనంతరం చెల్లింపులు, ఉద్యోగుల జీతాలు సహా వివిధ చెల్లింపులపై వివరాలు కోరామన్నారు. ప్రభుత్వం చెల్లించాల్సి అప్పుల వివరాలు, వడ్డీ, సహా వివిధ కార్పోరేషన్లు, డిస్కంలకు చెల్లించాల్సిన బకాయిలు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి వాస్తవ వివరాలు తెప్పించి ఇవ్వాలంటూ గవర్నర్‌ను కోరినట్లు పురందేశ్వరి తెలిపారు. గవర్నర్‌ను కలిసిన వారిలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ.శివన్నారాయణ, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రా రెడ్డి, రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి పాతూరి నాగభూషణం, ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్, మైనారిటీ మోర్చా అధ్యక్షుడు బాజీ, రాష్ట్ర అధికార ప్రతినిధులు యామినీ శర్మ, ఆర్‌డీ విల్సన్, ఎన్‌టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, సీనియర్ నేతలు కిలారు దిలీప్, జగదీష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

అమరావతి, ఆంధ్రప్రభ: గ్రామ, వార్డు సచివాలయాలలో గ్రేడ్ - 5 పంచాయతీ కార్యదర్శి, గ్రేడ్ - 1, 2 పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు ఏపీపీఎస్సీ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లుతెలిపారు. వీరికి కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలనను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

శిశు విక్రయాలు, అక్రమ దత్తతపై కఠిన చర్యలు: బాలల కమిషన్

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో పసి పిల్లలను విక్రయించినా, అనధికారి కంగా దత్తత స్వీకరించినా అటువంటి వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఒక నెల నుండి ఒక సంవత్సరంలోపు కొంతమంది శిశువులను వివిధ ప్రాంతాల నుండి అక్రమంగా సేకరించి సంతానం కలగలేని దంపతులను లక్ష్యంగా చేసుకుని దేశంలోని ప్రధాన నగరాల కేంద్రాలుగా పసి పిల్లలను కొన్ని లక్షలకు విక్రయిస్తున్న కొంతమంది అంతరాష్ట్ర మధ్యవర్తుల ముఠాను పోలీసు అధికారులు స్ట్రింగ్ ఆపరేషన్ చేసి పట్టుకోవడం జరిగిందని, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ, రాష్ట్ర పోలీస్ అధికార్లు తక్షణమే విచారణ చేపట్టి నివేదికను రాష్ట్ర బాలల హక్కుల కమిషన్‌కు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

ఏఐజీ రవీంద్రనాథ్‌బాబు పదవీ విరమణ

అమరావతి, ఆంధ్రప్రభ: డీజీపీ కార్యాలయం ఏఐజీ ఎం రవీంద్రనాథ్ బాబు పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆయన్ను సన్మానించారు. మంగళగిరి డిజిపి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పోలీస్‌శాఖకు సుదీర్ఘ కాలం పాటు తమ అమూల్యమైన సేవలు అందించి డిజిపి ఆఫీసులో ఏఐజీగా విధులు నిర్వహిస్తూ సీనియర్ ఐపీఎస్ హోదాలో పదవీ విరమణ పొందిన రవీంద్రనాథ్ బాబును డిజిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు అడిషనల్ డిజిలు, ఐజిలు, డిఐజిలు, పలువురు ఎస్పీలు పాల్గొన్నారు.

ROOPA INDUSTRIES LIMITED

CIN:L10100AP1985PLC005582

Regd. Office: 17/745, Alur Road, Adoni - 518 301. **Corp.Office:** 6-2-1012, 3rd Floor, TGV Mansion, Khairatabad, Hyderabad - 500 004, Telangana. Email ID:investors.roopa@gmail.com Website: www.investorsatril.com

Extract of Audited Financial Results for the Quarter and Year Ended 31-03-2024

₹ in Lacs except EPS

Sl. No.	Particulars	Quarter Ended 31-03-2024 Audited	Quarter Ended 31-03-2023 Audited	Year Ended 31-03-2024 Audited	Year Ended 31-03-2023 Audited
1	Total Income from Operations	2,278.68	1,847.70	7,155.37	7,681.67
2	Net Profit / (Loss) for the period (before Tax)	76.20	24.11	217.39	180.67
3	Net Profit / (Loss) for the period (after tax)	45.52	23.05	151.91	134.94
4	Total Comprehensive Income for the period (Net of Tax)	46.32	23.76	153.03	135.86
5	Equity Share Capital (Face Value of ₹10/- each)	786.55	786.55	786.55	786.55
6	Other Equity			760.79	607.76
7	Earnings per Share (of ₹10/- each) (Basic and Diluted)	0.59	0.30	1.95	1.73

NOTES :-

1. The above is an extract of the detailed format of Audited Financial Results filed with the Stock Exchange under Regulation 33 of the SEBI (Listing and other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Audited Financial Results for the Quarter and Year ended 31-03-2024 are available on BSE's website at **www.bseindia.com** and on the Company's website at **www.investorsatril.com**.
2. There was no exceptional and extraordinary items during the Quarter and Year ended 31-03-2024.
3. The above financial results were reviewed and recommended by the Audit Committee and later approved and taken on record by the Board of Directors of the company in their respective meetings held on 30th May, 2024.

By order of the Board
For **Roopa Industries Limited**
Sd/-
V.J.SARMA
EXECUTIVE DIRECTOR
DIN: 00165204

Place: Hyderabad
Date : 30.05.2024

Edvenswa Enterprises Limited

CIN: L62099TS1980PLC176617

Registered Office :IQ 3-A2, First Floor,Cyber Towers,Hitec City,Madhapur,Shaikpet,Hyderabad-500081,Telangana,India

Email-id : ir@edvenswaenterprises.com, website : www.edvenswa.com

EXTRACT OF AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED 31/03/2024

(Rupees in Lakhs)

Sl. No.	PARTICULARS	STANDALONE Quarter Ended 31-03-2024 Audited	31-12-2023 Un-audited	31-03-2023 Audited	Year Ended 31-03-2024 Audited	31-03-2023 Audited	CONSOLIDATED Quarter Ended 31-03-2024 Audited	31-12-2023 Un-audited	31-03-2023 Audited	Year Ended 31-03-2024 Audited	31-03-2023 Audited
1.	Total Income from Operations	45.15	49.11	10.38	212.64	85.19	2461.08	2059.10	1723.88	8494.88	5181.36
2.	Net Profit / Loss for the period Before Tax	17.30	14.89	(20.76)	67.83	10.43	376.39	273.37	181.54	1115.35	642.28
3.	Net Profit / Loss for the period After Tax	12.37	10.81	(15.95)	49.42	5.33	217.69	208.37	168.24	737.67	576.12
4.	Total Comprehensive Income	13.61	10.81	(15.95)	50.66	5.33	267.89	208.37	168.24	787.87	576.12
5.	Equity Share Capital (Face value Rs. 10/-)	1893.00	1893.00	1816.00	1893.00	1816.00	1893.00	1893.00	1816.00	1893.00	1816.00
6.	Earnings per share (of Rs. 10/- each) Rs										
	1) Basic	0.073	0.057	(0.180)	0.2704	0.06	1.43	1.10	1.86	4.21	6.39
	2) Diluted	0.072	0.057	(0.080)	0.2676	0.03	1.42	1.10	0.89	4.16	3.04

Notes:

1. The above is in extract of the detailed format of Audited Results filed with Stock exchange under Regulation 33 of SEBI (LODR) Regulation.
2. The above financials results are reviewed by Audit Committee and approved by Board of Directors at its meeting held on 30th May 2024.

For Edvenswa Enterprises Limited
On behalf of Board of Directors
Uppuluri Sreenivasa Sreekanth
Chairman and Managing Director
DIN-01275332

Date : 30-05-2024

Possession Notice

Appendix IV (Rule 8 (1) of the SARFAESI Act)

Whereas, the undersigned being the authorized officer of the Standard Chartered Bank under the Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 and in exercise of powers conferred under Section 13(12) read with Rule 9 of the Security Interest (Enforcement) Rules, 2002 issued a demand notice dated 31st March 2023 calling upon the borrowers **Mr G.Sai Prasad & M/s Gks Freight Forwarders Private Ltd,** to repay the amount mentioned in the notice being Rs.10073813.65/- (Rupees One Crore Seventy Three Thousand Eight Hundred Thirteen and Sixty Five Paisa Only) as on 3rd April 2023 within 60 days from the date of receipt of the said notice.

The borrower having failed to repay the amount, notice is hereby given to the borrower and the public in general that the undersigned has taken symbolic possession of the property described herein below in exercise of the powers conferred on him under Section 13(4) of the said act read with Rule 9 of the said act on this 28th day of May of the year 2024

The borrower in particular and the public in general is hereby cautioned not to deal with the property and any dealings with the property will be subject to the charge of the Standard Chartered Bank for an amount of Rs.10073813.65/- (Rupees One Crore Seventy Three Thousand Eight Hundred Thirteen and Sixty Five Paisa Only) as on 3rd April 2023 and interest thereon. The Borrower/Co-Borrowers/Mortgagor(s) attention is invited to the provision of Section 13(8) of the SARFAESI Act, in respect of time available, to redeem the secured assets.

Description of the Immovable Property:-

SCHEDULE

All that the MIG House on Plot No.2805, with a built up area of 971.Sq.feet. Admeasuring 224.29 Square yards, equivalent to 187.54 Square meters in Survey Nos. 26,401 to 415 situated at HUDA approved layout, BHEL Employees co-operative housing society limited, Nallagandla Village, Serilingampally Mandal and Municipality, Ranga Reddy District, Telangana State PTI No.1119902016 and bounded by :

North : Plot no 2086 South : 2084
East : Road West : 2078

Date : 01/06/2024. **Authorised Officer**
Place : Hyderabad. **Standard Chartered Bank**

Form INC-25A

Advertisement to be published in the newspaper for conversion of public company into a private company

BEFORE THE REGIONAL DIRECTOR, SOUTH EAST REGION

In the matter of Section 14 of the Companies Act, 2013 read with Rule 41 of the Companies (Incorporation) Rules, 2014

AND

In the matter of Aqua Prime International (India) Limited

(Applicant)

Notice is hereby given to the general public that the company is intending to make an application to the Central Government under Section 14 of the Companies Act, 2013 read with Rule 41 of the Companies (Incorporation) Rules, 2014, and is desirous of converting into a Private Limited Company in terms of the special resolution passed at the **Extra-Ordinary General Meeting held on Friday, 4 May 2024, at 11:00 A.M., at the registered office of the Company situated at C.P. Palem Village, T.P. Gudur Mandal, Nellore – 524002, Andhra Pradesh** to enable the company to give effect for such conversion.

Any person whose interest is likely to be affected by the proposed change / status of the company may deliver or cause to be delivered or send by registered post of his objections supported by an affidavit stating the nature of his interest and grounds of opposition to the concerned Regional Director, South East Region, at 3rd Floor, Corporate Bhawan, Bandlaguda, Nagole, Tattiannaram Village, Hayat Nagar Mandal, Ranga Reddy District, Hyderabad – 500068, Telangana, within **fourteen (14) days** from the date of publication of this notice with a copy to the applicant company at its registered office at the address mentioned below:

For and behalf of the Applicant
Sd/-
RAMESH REDDY PULIMI
Managing Director
(DIN: 02986869)

Registered Office: C.P. Palem Village, T.P. Gudur Mandal, Nellore – 524002, Andhra Pradesh

Date : 01 June 2024
Place : Nellore, AP

Balaji Agro Oils Limited

(CIN: L15143AP1994PLC017454)

Regd. Office : 74-2-19, Old Check Post Center, Krishna Nagar, Vijayawada - 520007

STATEMENT OF STANDALONE AUDITED RESULTS FOR THE YEAR ENDED 31st MARCH 2024

Rs. in Lakhs

Sl. No.	Particulars	Quarter Ended 31.03.2024 Audited	31.12.2023 Unaudited	31.03.2023 Unaudited	Year Ended 31.03.2024 Audited	31.03.2023 Audited
1	Revenue from Operations:					
	(a) Revenue from Operations (Net)	2957.92	3230.59	3025.03	12179.37	14302.32
	(b) Other Income	361.03	1.39	315.85	523.54	355.41
	Total Revenue	3318.95	3231.38	3340.88	12702.91	14657.73
2	Expenses:					
	(a) Cost of materials consumed	2876.02	1931.34	3029.03	10009.14	12072.50
	(b) Purchases of stock in trade	0	30.67	140.04	155.44	359.44
	(c) Changes in inventories of finished goods, work-in-progress and stock-in-trade	-405.19	629.11	-663.23	110.08	-211.30
	(d) Employees benefits expense	180.06	79.87	168.34	430.14	420.96
	(e) Finance costs	47.53	43.28	60.16	172.13	160.38
	(f) Depreciation and amortisation expense	47.32	31.78	36.96	143.33	143.76
	(g) Other expenses	394.53	383.43	527.94	1432.72	1593.97
	Total Expenses	3140.27	3129.48	3299.24	12452.98	14539.71
3	Profit before exceptional and extraordinary items and tax	178.68		41.64	249.93	118.02
4	Exceptional items	0.00	0.00	0.00	0.00	0.00
5	Profit before extraordinary items and tax	178.68	102.50	41.64	249.93	118.02
6	Extraordinary items	0.00	0.00	0.00	0.00	0.00
7	Profit before tax	178.68	102.50	41.64	249.93	118.02
8	Tax expense:					
	Current tax	69.83	0.00	25.39	69.83	25.39
	Deferred tax	1.05	0.00	6.27	1.05	6.27
	Total tax expenses	70.88	0.00	31.66	70.88	31.66
9	Net profit / loss from continuing operations	107.80	102.50	9.98	179.05	86.36
10	Profit / loss from discontinuing operations before tax	0.00	0.00	0.00	0.00	0.00
11	Tax expense of discontinuing operations	0.00	0.00	0.00	0.00	0.00
12	Net Profit / loss from discontinuing operations after tax	107.80	102.50	9.98	179.05	86.36
13	Profit / loss for the period before minority interest	107.80	102.50	9.98	179.05	86.36
14	Share of profit / loss of associates	0.00	0.00	0.00	0.00	0.00
15	Profit / loss of minority interest	0.00	0.00	0.00	0.00	0.00
16	Net profit / loss for the period	107.80	102.50	9.98	179.05	86.36
17	Other Comprehensive Income	0.00	0.00	0.00	0.00	
	Items will not be reclassified to profit & Loss					
	(a) Remeasurement of the defined benefit plans	0.00	0.00	0.00	0.00	0.00
	Tax relating to the Items not reclassified to P & L	0.00	0.00	0.00	0.00	0.00
18	Total Comprehensive Income for the period	107.80	102.50	9.98	179.05	86.36
19	Details of equity share capital:					
	Paid-up equity share capital	1057.50	1057.71	1057.71	1057.71	1057.71
	Face value of equity share capital	10	10	10	10	10
20	Reserves excluding revaluation reserves				1715.10	1536.05
21	Earnings per equity share					
	Basic earnings / loss per share from continuing and discontinued operations		0.00	0.00	1.69	0.82
	Diluted earnings / loss per share from continuing and discontinued operations		0.00	0.00	1.69	0.82

Segment Wise Revenue, Results and Capital Employed for the Year Ended 31st March 2024

Rs. in Lakhs

Sl. No.	Particulars	Quarter Ended 31.03.2024 Audited	31.12.2023 Unaudited	31.03.2023 Unaudited	Year Ended 31.03.2024 Audited	31.03.2023 Audited
1	Segment Revenue					
	(a) Solvent Extraction Division	2363.62	2847.78	1999.08	8617.01	9158.61
	(b) Power Division	0.00	26.03	368.98	127.19	1049.53
	(c) Steel division	0.00	0.00	39.08	25.85	706.56
	(d) Rice Division	1109.44	615.05	1298.01	4785.13	5126.66
	Total Revenue	**3472.06**	**3588.86**	**3705.15**	**13555.18**	**16041.76**
	Less : Intersegment Revenue	514.14	358.27	680.12	1375.81	1739.44
	Net Total Revenue	2957.92	3230.59	3025.03	12179.37	14302.32
2	Segment Results					
	(a) Solvent Extraction Division	70.77	53.96	33.05	85.93	173.07
	(b) Power Division	-5.63	-2.07	-1.10	-21.00	-81.427
	(c) Steel division	-1.17	0.15	-126.60	- 10.94	-207.94
	(d) Rice Division	114.71	50.76	136.29	195.94	234.31
	Total	**178.68**	**102.50**	**41.64**	**249.932**	**118.02**
	Unallocated Expenditure	0	0	0	0	0
	Profit beforeTax	178.68	102.50	41.64	249.93	118.02
	Provision for tax	69.83	0.00	25.39	69.83	25.39
	Deferred Tax	1.05	0.00	6.27	1.05	6.27
	Net Profit	107.80	102.50	9.98	179.05	86.36
3	Segment Assets					
	(a) Solvent Extraction Division	4251.31	4491.58	3506.91	4251.31	3506.90
	(b) Power Division	1529.58	1541.70	2012.75	1529.58	2012.75
	(c) Steel division	194.63	197.12	233.12	194.63	233.12
	(d) Rice Division	2532.90	2967.55	2093.32	2532.90	2093.32
	Total	**8508.42**	**9197.95**	**7846.10**	**8508.42**	**7846.09**
	Less :Intersegment Assets	1303.98	1181.28	1337.18	1303.98	1337.18
	Net Segment Assets	7204.44	8016.67	6508.92	7204.44	6508.91
4	Segment Liabilities					
	(a) Solvent Extraction Division	2855.67	3148.73	2179.56	2855.67	2179.21
	(b) Power Division	0.00	6.49	462.16	0.00	462.16
	(c) Steel Division	592.18	593.48	619.71	592.18	619.71
	(d) Rice Division	2217.94	2715.47	1926.03	2217.94	1922.47
	Total	**5665.79**	**6464.17**	**5187.46**	**5665.79**	**5183.55**
	Less :Intersegment Liabilites	1303.98	1181.28	1337.18	1303.95	1337.18
	Net Segment Liabilites	4361.83	5282.88	3850.28	4361.83	3846.37
5	Capital Employed					
	(a) Solvent Extraction Division	1395.61	1342.85	1327.35	1395.61	1327.69
	(b) Power Division	1529.58	1535.21	1550.59	1529.58	1550.59
	(c) Steel division	-397.54	-396.36	-386.59	-397.54	-386.59
	(d) Rice Division	314.96	252.08	167.29	314.96	170.85
	Total	**2842.61**	**2733.76**	**2658.64**	**2842.61**	**2662.54**

Notes : - (1) The above audited results for the year ended 31st March 2024 were reviewed by the Audit Committee and approved by the Board of Directors at their meeting held on 30th May 2024

(2) The Limited review of audited financial results for the year ended 31st March 2024 as required in terms of clause 33 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 has been carried out by Statutory Auditors.

For Balaji Agro Oils limited
Sd/-
(V.Balaji)
Joint Managing Director

Place: Vijayawada.
Date: 30-05-2024

pnb Housing Finance Limited

Regd. Office: 9th Floor, Antriksh Bhawan, 22, K.G. Marg, New Delhi-110001, Phones : 011-23357171, 23357172, 23705414, Website : www.pnbhousing.com

Branch Office : MCH No- 15-24-173, Road No-1, KPHB Colony, 2nd Floor, Kukatpally, Hyderabad- 500072,
Branch Office : Savitha Edifice, 2nd Floor, Sampath Vinayaka Temple Road, Above Allen Solly Showroom, Vishakapatnam – 530003,
Branch Office : GB Prime 31-4-363, 1st Floor, Arundalpet, 4th Lane, Guntur - 522002

NOTICE UNDER SECTION 13(2) OF CHAPTER III OF SECURITISATION & RECONSTRUCTION OF FINANCIAL ASSETS AND ENFORCEMENT OF SECURITY INTEREST ACT 2002, READ WITH RULE 3(1) OF THE SECURITY INTEREST (ENFORCEMENT) RULES, 2002 AMENDED AS ON DATE

We, the PNB Housing Finance Ltd. (hereinafter referred to as "PNBHFL") had issued Demand notice U/s 13(2) of Chapter III of the Securitization & Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 (hereinafter referred to as the "Act") by our KUKATPALLY office situated at Mch No- 15-24-173, Road No-1, Kphb Colony, 2nd Floor, Kukatpally, Hyderabad- 500072 & by our VISHAKAPATNAM office situated at Savitha Edifice, 2nd Floor, Sampath Vinayaka Temple Road, Above Allen Solly Showroom, Vishakapatnam – 530003 & by our GUNTUR office situated at GB Prime 31-4-363, 1st Floor, Arundalpet, 4th Lane, Guntur - 522002, The said Demand Notice was issued through our Authorized Officer, to you all below mentioned Borrowers/Co-Borrower/Guarantors since your account has been classified as Non-Performing Assets as per the Reserve Bank of India/National Housing Bank guidelines due to nonpayment of installments/ interest. The contents of the same are the defaults committed by you in the payment of installments of principals, interest, etc. The outstanding amount is mentioned below. Further, with reasons, we believe that you are evading the service of Demand Notice and hence this Publication of Demand Notice which is also required U/s 13(2) of the said Act. You are hereby called upon to pay PNBHFL within a period of 60 Days of the date of publication of this demand notice the aforesaid amount along with up-to-date interest and charges, failing which PNBHFL will take necessary action under all or any of the provisions of Section 13(4) of the said Act, against all or any one or more of the secured assets including taking possession of the secured assets of the borrowers and guarantors.

Your kind attention is invited to provisions of sub-Section (8) of Section13 of the of the Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 where under you can tender/pay the entire amount of outstanding dues together with all costs, charges and expenses incurred by the PNB HFL only till the date of publication of the notice for sale of the secured assets by public auction, by inviting quotations, tender from public or by private treaty. Please also note that if the entire amount of outstanding dues together with the costs, charges and expenses incurred by the PNB HFL is not tendered before publication of notice for sale of the secured assets by public auction, by inviting quotations, tender from public or by private treaty, you may not be entitled to redeem the secured asset(s) thereafter. FURTHER you are prohibited U/s 13(13) of the said Act from transferring either by way of sale, lease or in any other way the aforesaid secured assets.

Loan Account Number Branch	Name & Address of Borrower & Co-borrower	Name & Address of Guran-tor(s)	Property(ies) Mortgaged	Date of Demand Notice	Amount O/s as on date Demand Notice
HOU/ HYDK/ 0718/ 559004 & NHL/ HYDK/ 1219/ 764980 B.O.: Kukatpally	**Mr. Anantha Ramaiah Srinivasula** S/o. Srinivasula Hari Prasad H No.1212, Pno 23 Part And Part, Sy. No. 37, **Peerzadiguda, Uppal, Hyderabad, Telangana-500013. Also Available At:** 2-1-444/A Flat No. 202, Maruti Kalyan Apts. Streen No. 4, Near Fever Hospital Signal, **Musheerabad, Hydrabad Telengana-500044. Mr. P Venkateswara Reddy** S/o. Swamy Reddy Pebbeti H. No. 2-2-1137/8/3, Bank Of Baroda Road, New Nallakunta, **Hydrabad Telangana-500044. Also Available At:** H. No. 1/21, Vanala, Pamulapadu Mandal, Vanala, Karnool, **Andra Pradesh-518508. Mrs. Yeleswarapu Lakshmi Vatsalya** W/O. Anantha Ramaiah Srinivasula H No.1212, Pno 23 Part And Part, Sy. No. 37, Peerzadiguda, **Uppal, Hyderabad, Telangana-500013. Also Available At:** 2-1-444/A Flat No. 202, Maruti Kalyan Apts. Streen No. 4, Near Fever Hospital Signal, **Musheerabad, Hydrabad Telengana-500044. M/S. Shree Krishna Enterprises Rep By Its Managing Partner Anantha Ramalah Srinivasula** H. No. 1-6-174/5/26, Near Pochamma Temple, Bapuji Nagar, **Musheerabad, Hyderabad, Telangana-500020. Also Available At:** 6-2-953, Flat No: 103 To 108, Vi Floor, Krishna Plaza, Khairatabad, **Hyderabad, Telangana-500004. Also Available At:** Flat No. 402, Sri Laxmi Residency, Anil Talkies, **Bodhan, Nizamabad, Telangana-503185.**	NA	**Details of Secured Property: ITEM NO. 1** (HOU/HYDK/0718/559004) All that the House Bearing No.1-21/2, on Plot Nos. 23 Part & 24 Part, in Survey No.37, admeasuring 180 Sq. Yards., or 150 Sq. Mtrs., consisting of ground floor plinth area 643.50 Sq. ft., & first floor plinth area 643.50 Sq. ft., having total plinth area 1287 Sq. ft., **Situated at "Peerzadiguda Village" under Peerzadiguda Municipality, Medipally Mandal, Medchal-Malkajgiri District .T.S., within the jurisdiction of the Sub-Registrar Uppal, M.M. Dist. T.S., and bounded by:- North :** 20' Wide Road, **South :** Plot Nos.17 & 18, **East :** Plot No.23 Part, **West :** Plot No.24 Part. **ITEM NO. 2** (NHL/HYDK/1219/764980) All that the Office Accomodation No. 103, bearing Municipal No.6-3-1090/B/1 / 103, (P TIN No. 1100616511), on First Floor in, Block No. 3, having a built up area admeasuring 4782 sq. feet (including common / circulation areas), and Car parking Space measuring 240 sq. feet, together with undivided share of land admeasuring 150 sq, yards out of the total land admeasuring 3960 sq. yards or equivalent to 3311 sq. mtrs., in the complex known.as "LAKE SHORE TOWERS" in premises bearing Municipal No.6-3-1090/B/1 (New), 6-3-1090/C/1 (Old), situated at Somajiguda Hyderabad, Telangana State and bounded by : Office Accomodation No. 103 **Boundaries : North :** Open To Sky **South :** Office 102 B **East :** Open To Sky **West :** Corridor, Staircase & Lift.	13.05.24	Rs. 5,59,34,318.94/- (Rupees Five Crore Fifty Nine Lakh Thirty Four Thousand Three Hundred Eighteen and Ninety Four Paisa) as on 13-05-2024
HOU/ VSKP/ 0421/ 881663 B.O.: Visakhapa-tnam	**Mr. Laxmi Narayan Jayanti S/o Shayam Sundar Jayanti** Flat No. F-2, Sri Sai Venkata Nivas, Beside Durga Temple, Srinagar, Gajuwaka, **Visakhapatnam, Andhra Pradesh-530026. Mr. Jayaniti Venkata Kameswari** Devi W/o Laxmi Narayan Jayanti Flat No. F-2, Sri Sai Venkata Nivas, Beside Durga Temple, Srinagar, Gajuwaka, **Visakhapatnam, Andhra Pradesh-530026.**	NA	**Details Of Secured Property: SCHEDULE 'A' PROPERTY** All The Total Site Measuring An Extent Of 311 Sq. Ydsor 260.041 Sq. Mtrs Bearing Plot No.83 Of 'Vidyut Nagar" Layout, Covered By Survey No.296/19 Part Of **Kanithi Village, Gajuwaka Mandal, Within The Limits Of Greater Visakhapatnam Municipal Corporation, Visakhapatnam And In The Jurisdiction Of Gajuwaka Joint Sub-Registrar Office, Visakhapatnam District** And The Total Property Bounded And Measured As Follows:- **Boundaries East :** 30 Feet Wide Road **South :** 30 Feet Wide Road **West :** Site In Plot No.84 **North :** Site In Rlot No.82 Measurements East To West : 40'-00" Or 12.18 Mtrs. North To South : 69'-10" Or 21.27 Mtrs. **SCHEDULE 'B' PROPERTY** Out Of The Aforesaid Schedule 'A' Extent, An Undivided And Unspecified Share Measuring An Extent Of 38.875 Sq. Ydsor 32.504 Sq. Mtrs (U/S Out Of Developers Share Of 233.25 Sq. Ydsor 195.027 Sq. Mtrs) Of Site Together With Newly Constructed Residential Unit Bearing Flat No.101 With A Super Built Up Area Of 923 Sq. Ft. (Inclusive Of All Common Areas & Balconies) In Ground Floor And Car Parking With An Area Of 80 Sq. Ft., In Stilt Floor Of "Bharathamba" And The Conveyed Flat **Bounded By: East :** Setback Openspace **South :** Setback Openspace **West :** Setback Openspace **North :** Lift, Staircase & Common Corridor And After That Flatno.I02	13.05.24	Rs. 25,24,384.44/- (Rupees Twenty Five Lakh Twenty Four Thousand Three Hundred Eighty Four and Forty Four Paisa) as on 13-05-2024
NHL/ GNTR/ 0919/ 748416 B.O.: Guntur	**Mr. Moothadugu Pattabhi Rama Rao S/o. Srinivasarao Venkata Mothadugu** Plot No. 443, Door No 19-15-315, 9th Line, IPD Colony, Sangadigunta, **Guntur, Andhra Pradesh-522003.** Mrs. Mothadagu Dhanamma W/o Narasimha Tatavarthi Plot No. 443, Door No 19-15-315, 9th Line, IPD Colony, Sangadigunta, **Guntur, Andhra Pradesh-522003. Mrs. Priyanka Modadugu D/o Srinivasa Rao Modadugu** Plot No. 443, Door No 19-15-315, 9th Line, Ipd Colony, **Sangadigunta, Guntur, Andhra Pradesh-522003. M P Ramarao & Co Rep By Its Moothadugu Pattabhi Rama Rao** Plot No. 443, Door No 19-15-315, 9th Line, IPD Colony, **Sangadigunta, Guntur, Andhra Pradesh-522003.**	NA	**Details of Secured Property: SCHEDULE OF THE PROPERTY** All That The Property House Bearing D.no.1151 To 1153, Asst. No. 58449 Land Ad-Rneasuring 88.0 Sq. Yards With Built Up Area Admeasuring Situated At Door No. 19-15-315 (Old), 69-15-1121 (New), 8th Line, **Indira Priyadarsini Colony, Sangadigunta, Guntur** 522 003 Have Acquired. The Same Through Sale Deed Doct. No. 4112/2015 Dated 23-04-2015, Registered At Guntur Sro, Guntur (R.o), And The **Land Bounded By : (Previously Schedule Mentioned Property Executed By The Commissioner, Guntur Municipal Corporation, Vide Document No.3136/2002) North :** Plot Bearing No.442 Belongs To Paramkusam Sambaiah 40.0 Ft. **South :** Plot Bearing No.444 Belongs To Bonumaddi Veerabhadrachari 40.0 Ft. **East :** Plot Bearing No.452 Belongs To Shaik Subhani 20.0 Ft. **West :** 40 Ft., Wide Road 20.0 Ft.	13.05.24	Rs. 35,88,667.82/- (Rupees Thirty Five Lakh Eighty Eight Thousand Six Hundred Sixty Seven and Eighty Two Paisa) as on 13-05-2024

PLACE:- KUKATPALLY, VISAKHAPATNAM, GUNTUR, DATE:- 31.05.2024 **SD/- AUTHORIZED OFFICER, PNB HOUSING FINANCE LIMITED**

LA OPALA RG LIMITED

Regd. Office: Eco Centre, 8th Floor, EM - 4, Sector - V, Kolkata - 700091
Phone No.: +91 76040 88814/5/6/7, Email: info@laopala.in, www.laopala.in
CIN: L26101WB1987PLC042512

INDIA'S No.1 TABLEWARE BRAND

Extract Of Audited Financial Results For The Quarter And Year Ended March 31, 2024

₹ in Lacs

Particulars	Quarter Ended 31.03.2024 (Audited)	31.12.2023 (Unaudited)	31.03.2023 (Audited)	Year Ended 31.03.2024 (Audited)	31.03.2023 (Audited)
Total Income from Operations	9,369.51	11,872.79	11,582.15	40,903.22	47,410.62
Net Profit for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	3,064.07	4,495.25	3,891.63	15,176.11	16,470.35
Net Profit for the period before tax (after Exceptional and/or Extraordinary items)	3,064.07	4,495.25	3,891.63	15,176.11	16,470.35
Net Profit for the period after tax (after Exceptional and/or Extraordinary items)	2,366.01	4,415.64	2,919.62	12,772.23	12,298.09
Total Comprehensive Income for the period [Comprising Profit for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	(364.52)	2,706.50	(2,225.39)	10,987.93	6,553.45
Paid-up Equity Share Capital (Face value of ₹ 2 each)	2,220.00	2,220.00	2,220.00	2,220.00	2,220.00
Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year/ Other Equity	-	-	-	82,932.51	75,274.58
Earnings Per Share (Face value of ₹ 2/- each) (not annualised)					
1. Basic :	2.13	3.98	2.63	11.51	11.08
2. Diluted :	2.13	3.98	2.63	11.51	11.08

Notes: (1) The above is an extract of the detailed format of Audited Financial Results for the quarter and year ended 31st March, 2024 filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations Disclosure Requirements) Regulations, 2015. The full format of the Standalone results for the quarter and year ended 31st March, 2024 are available on the Stock Exchange websites (www.bseindia.com and www.nseindia.com) and at Company's website (www.laopala.in). **(2)** The above results have been reviewed by the Audit Committee and approved by the Board of Directors at its meeting held on 30th May, 2024. **(3)** The Board of Directors has recommended a dividend of ₹ 10/- per equity share (@ 500 %) inclusive of special dividend of ₹ 5/- per equity share of the face value of ₹ 2/- each for the financial year ended 31st March, 2024.

For and on behalf of the Board of Directors
La Opala RG Limited
sd/-
Ajit Jhunjhunwala
Vice Chairman & Manging Director
DIN : 00111872

Date : 30th May, 2024
Place : Kolkata

Diva from LA OPALA | SOLITAIRE CRYSTAL HANDCRAFTED 24% LEAD | LA OPALA